ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.09.06.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. గడిచిన 11 సంవత్సరాలలో 140 కోట్ల భారతీయుల భాగస్వామ్యంతో దేశం వివిధ రంగాలలో పురోభివృద్ధి సాధించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. సముద్ర వనరులను గరిష్టంగా ఉపయోగించుకోవడం కోసం సముద్ర ప్రణాళికలు అమలు చేస్తున్నామని భూ విజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.
3. భారత వ్యోమగామితో సహా నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకుని వెళ్లే ప్రతిష్టాత్మక AXIOM ఫోర్ - AX 4 మిషన్ రేపు సాయంత్రం అమెరికాలోని నాసా కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రారంభం కానుంది.
4. అమెరికాలోకి ప్రవేశించకుండా 12 దేశాల పౌరులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన నిషేధం ఈరోజు నుంచి అమల్లోకి వస్తుంది.

------------------------

## REV. PM- GOVERNANCE 11 YEARS

గడిచిన 11 సంవత్సరాలలో 140 కోట్ల భారతీయుల భాగస్వామ్యంతో దేశం వివిధ రంగాలలో పురోభివృద్ధిని సాధించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ సూత్రాలకు అనుగుణంగా ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత వేగంగా సన్నితంగా వివిధ స్థాయిలలో మార్పులు తీసుకురాగలిగిందని సామాజిక మాధ్యమ పోస్టులో ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధి నుంచి సామాజిక ఉన్నతి వరకు ప్రజల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేసిందని అన్నారు. దేశం ఇప్పుడు ఆర్థికపరంగా, వేగంగా ఎదగడమే కాకుండా వాతావరణ మార్పులు, డిజిటల్ ఆవిష్కరణలు

వంటి ప్రధాన సమస్యలపైన అంతర్జాతీయంగా చర్చించగల స్థాయికి ఎదిగిందని అన్నారు. వికసిత్ భారత్ నిర్మాణానికి దేశం ఎంతో విశ్వాసంతో, ఆశతో ఎదురుచూస్తోందని నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశ వికాస్ యాత్రను నమో యాప్ లో అందుబాటులో ఉన్న వీడియోలను, అంశాలను, ఇన్ఫోగ్రాఫిక్స్ ను వీక్షించి తెలుసుకోవాలని ప్రధానమంత్రి దేశ ప్రజలకు తెలియజేశారు.

**NSD**

---------------------------

## ALL PARTY DELEGATION – US

ఉగ్రవాదం పట్ల భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియచెప్పేందుకు వివిధ దేశాల్లో పర్యటిస్తున్న అఖిలపక్ష పార్లమెంటరీ ప్రతినిధి బృందాల్లో కాంగ్రెస్ ఎంపీ శశిధరూర్ నేతృత్వంలోని బృందం తన అమెరికా పర్యటన ముగించింది. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, ఉప విదేశాంగ మంత్రి క్రిస్టఫర్ ల్యాండు మొదలైన రాజకీయ నాయకులను దౌత్య నాయకత్వాన్ని ఈ బృందం కలుసుకుంది. వివిధ దేశాల్లో పర్యటిస్తున్న ఈ ప్రతినిధి బృందం ఈనెల 3వ తేదీన అమెరికా రాజధాని వాషింగ్టన్ చేరుకొని మూడు రోజుల పాటు అమెరికా ప్రభుత్వ అధికారులు, సెనేట్ సభ్యులను కలుసుకొని సరిహద్దు ఆవలనుంచి ఉగ్రవాదం పట్ల భారత్ వైఖరి గురించి స్పష్టంగా వివరించింది. అమెరికాలో పర్యటించిన బృందం అంతకు ముందు గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించింది. 59 మంది పార్లమెంట్ సభ్యులతో కూడిన ఏడు బృందాలు 33 దేశాలను సందర్శించాయి.

**NSD**

---------------------------

## JITENDRA SINGH-NARVEY

కేంద్ర భూ విజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ నిన్న రాత్రి మోనాకోలో నార్వే అంతర్జాతీయ అభివృద్ధి శాఖ మంత్రి అస్మండ్ గ్రోవర్ ఔక్రస్ట్ ను కలిశారు. ఇటీవల

భారతదేశంలో జరిగిన పహల్గామ్ దాడికి నార్వే మంత్రి సంఘీభావం తెలియజేశారు. సముద్ర ప్రణాళికలు, ఆర్కిటిక్ సముద్ర ప్రయోగాలు, సముద్ర జలాల ఆర్థిక వ్యవస్థలపై భారత్-నార్వే దేశాలు సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇరు దేశాల నేతలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మోనాకోలో జరిగిన సముద్ర జలాల సమావేశంలో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... నీలి సముద్ర అర్థ వ్యవస్థను పటిష్టం చేసేందుకు భారత్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. సముద్ర ప్రాంతీయ ప్రణాళికను అనుసరించి భారత్ సుస్థిరమైన సముద్ర పాలన పద్ధతులు అవలంబిస్తోందని ఆయన చెప్పారు. ఈ ప్రణాళిక ద్వారా సముద్ర వనరులను శాస్త్రీయంగా గరిష్టంగా ఉపయోగించుకోవడం జీవవైవిద్యాన్ని కాపాడడం కోస్తా ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాలు కల్పించడం నిజమవుతుందని జితేంద్ర సింగ్ చెప్పారు. కోస్తా ప్రాంతం వెంబడి సముద్ర ప్రాంత ప్రణాళికలను మరింత విస్తృతం చేసి సుస్థిరమైన సముద్ర నిర్వహణలో భారత్ నాయకత్వ పాత్రను కొనసాగిస్తామని ఆయన తెలియజేశారు.

**NSD**

----------------------------

## DELHI CM-EK PED MAA KE NAAM

ఢిల్లీ పర్యావరణాన్ని అభివృద్ధి చేసేందుకు 70 లక్షల మొక్కలు నాటేందుకు తమ ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుందని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా వెల్లడించారు. ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం కింద న్యూఢిల్లీలో షాలీమార్ బాగ్ ప్రభుత్వ పాఠశాలలో తన తల్లికి గుర్తుగా రేఖాగుప్తా సిందూర్ మొక్కను నాటారు. ఎక్ పేడ్ మాకే నామ్ రెండవ విడతలో భాగంగా ఢిల్లీలోని విద్యాశాఖ, పాఠశాలలు పాల్గొంటున్నాయని అన్నారు. ఇంతకుముందు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లలేదని ఆరోపించారు.

**----------- బైట్ రేఖా గుప్తా -------**

**NSD**

----------------------------

## CHHATTISGARH - IED BLAST

ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులు జరిపిన ఐఈడీ బ్లాస్ట్ లో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మృతి చెందారు. జూన్ 10న నక్సలైట్లు బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో సుక్మా జిల్లాలో ఈ ఉదయం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఈ సంఘటన జరిగింది. ఈ దాడిలో కొంటకు చెందిన ఏఎస్పీ ఆకాష్ రావు గిరిపుంజె మరణించగా మరికొంత మంది పోలీసులు గాయపడ్డారు.

**NSD**

---------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------

**REV. AXIOM-4 MISSION**

భారత వ్యోమగామిత సహా నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకుని వెళ్లే ప్రతిష్టాత్మక AXIOM ఫోర్ - AX 4 మిషన్ రేపు సాయంత్రం అమెరికాలోని నాసా కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రారంభంకానుంది. చారిత్రాత్మకమైన ఈ మిషన్లో భారత్, అమెరికా, పోలాండ్, హంగరీ దేశాలకు చెందిన నలుగురు వ్యోమగాములను 14 రోజుల శాస్త్రీయ యాత్ర కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్లనున్నారు. అమెరికా వ్యోమగామి Peggy Whitson మిషన్ కమాండర్ గా వ్యవహరించే ఈ మిషన్ లో భాగంగా మన దేశానికి చెందిన శుభాంశు శుక్లా సభ్యుడిగా ఉంటారు. 1984లో రాకేష్ శర్మ అంతరిక్ష యాత్ర అనంతరం భారత్ నుంచి అంతరిక్షానికి ప్రయాణించే రెండవ వ్యోమగామిగా శుక్లా ఘనత సాధించారు.

---------- **బైట్ శుభాంశు శుక్లా** ---------

భారత కాలమానం ప్రకారం రేపు సాయంత్రం 5 గంటల 52 నిమిషాలకు ప్రారంభమయ్యే ఈ యాత్రలో ఆ తదుపరి రోజు రాత్రి 10 గంటల సమయానికి వీరిని తీసుకువెళుతున్న వాహక

నౌక అంతరిక్ష కేంద్రానికి చేరుకుంటుంది. అంతరిక్ష కేంద్రాల్లో రెండు వారాల పాటు గడిపే శుభాంశు శుక్ల మొదలైన వ్యోమగాములు సూక్ష్మ గురుత్వాకర్షణ పరిశోధన సాంకేతిక పరిజ్ఞాన ప్రయోగాలు మొదలైనవి నిర్వహిస్తారు. ఇస్రో నిర్వహిస్తున్న అనేక కీలకమైన ప్రాజెక్టులతో సహా 31 దేశాలకు చెందిన 60 అధ్యయనాలను ఈ వ్యోమగాముల బృందం అంతరిక్షంలో నిర్వహిస్తుంది. ఏ ఎక్స్ 4 మిషన్ ద్వారా అమెరికా అంతరిక్ష సంస్థకి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోకి మధ్య సంబంధాలు అంతరిక్ష అన్వేషణలో సహకారం మరింత విస్తృతం కానుంది. ఈ సందర్భంగా తన అనుభూతిని శుభ ంశు శుక్లా ఈ విధంగా వ్యక్తం చేశారు.

**---------- బైట్ శుభాంశు శుక్లా ---------**

**NSD**

---------------------------

## TRUMP-TRAVEL BAN

అమెరికాలోకి ప్రవేశించకుండా 12 దేశాల పౌరులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన నిషేధం ఈరోజు అమల్లోకి వస్తుంది. తాజాగా అమెరికా జారీ చేసిన ప్రయాణ నిషేధం వల్ల ప్రభావితమయ్యే దేశాలు Afghanistan, Myanmar, Chad, Republic of the Congo, Equatorial Guinea, Eritrea, Haiti, Iran, Libya, Somalia, Sudan Yemen కాగా Burundi, Cuba, Laos, Sierra Leone, Togo, Turkmenistan, Venezuela సహా మరి కొన్ని దేశాల పౌరుల ప్రయాణంపై పాక్షిక నిషేధం విధించారు. ఉగ్రవాదం, గుర్తింపు పత్రాలను తనిఖీ చేయడంలో లోపాలు, వీసా కాలాన్ని మించి అమెరికాలో వారి నివాసం కొనసాగడం, నేర చరిత్రకు సంబంధించి సరైన రికార్డ్ లేకపోవడం మొదలైన కారణాలను ఉటంకిస్తూ అమెరికా ఈ నిషేధం విధించింది.

**NSD**

---------------------------

## BIRSA MUNDA- DEATH ANNIVERSARY

ప్రముఖ గిరిజన నాయకుడు స్వతంత్ర్య సమరయోధుడు గిరిజిన తెగల హక్కుల కోసం పోరాడిన భగవాన్ బిర్సా ముండా 125వ వర్ధంతిని ఈ రోజు జపుకుంటున్నారు. బిర్సా ముండా జార్ఖండ్ లో హులుహతు లో నవంబర్ 15 1875వ సంవత్సరంలో జన్మించారు.

బ్రిటిష్ పాలకుల మతమార్పిడి విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆయన బిర్సాయత్ అనే కొత్త మతాన్ని స్థాపించి తమ సంప్రదాయ విశ్వాసం దిశగా తిరిగి రావాలని ఆదివాసీలకు ఉద్బోధించారు.

**NSD**

----------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------------

Prime Minister Narendra Modi has said that powered by the blessings and collective participation of 140 crore Indians, the country has witnessed rapid transformations across diverse sectors in the last 11 years. In a social media post, he said that guided by the principle of Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas, Sabka Prayas, the NDA Government has delivered pathbreaking changes with speed, scale and sensitivity. Mr Modi added that from economic growth to social upliftment, the focus has been on people-centric, inclusive and all round progress. Prime Minister said that the country today is not just the fastest-growing major economy, but also a key global voice on pressing issues like climate action and digital innovation. He also said that the India looks ahead with hope, confidence and a renewed resolve to build a Viksit Bharat.

**<><><>**

The all-party Parliamentary delegation wrapped up its visit to the US after meeting with Vice President J D Vance and Deputy Secretary of State Christopher Landau among political and diplomatic leadership to drive

home India's strong resolve to combat terrorism emanating from Pakistan. The delegation, led by Congress MP Shashi Tharoor, was on the last leg of a multi-nation tour to brief key interlocutors about Operation Sindoor that India launched in retaliation of the April 22nd Pahalgam terror attack. The delegation was one of the seven multi-party delegations India had tasked to visit 33 global capitals to reach out to the international community to emphasise Pakistan’s links to terrorism.

**<><><>**

Union Minister for Earth Sciences Dr Jitendra Singh met with Norway's Minister of International Development, Åsmund Grøver Aukrust, at Monaco last night. During the meeting, Norway's minister expressed solidarity with India over the recent terror attack in Jammu and Kashmir's Pahalgam. Moreover, both the leaders exchanged notes on deepening India-Norway cooperation in Marine Planning, arctic research and a resilient Blue Economy.

Union Minister Dr Jitendra Singh also addressed the Monaco Marine Conference last night.

**<><><>**

**BIRSA MUNDA- DEATH ANNIVERSARY**

Today is the 125th death anniversary of Bhagwan Birsa Munda, the revered Dharti Aaba, who led a fierce resistance against the exploitative colonial system and fought for the rights and dignity of tribal communities. More from Our Correspondent:

***Birsa Munda was born on 15 November in the year 1875, in Ulihatu in Jharkhand. His early education took place in German Mission School but left upon realizing that the British aimed in converting tribal people to another religion through education. This experience led him to establish a new faith called Birsait, which encouraged tribal communities to return to their traditional beliefs and resist British influence. Birsa Munda's activism reached its peak during the Ulgulan movement which was a struggle to restore tribal rights in terms of land and resources against British authorities and local landlords. Birsa Munda’s legacy continues to inspire and organize tribal communities across India. His life and struggle are commemorated annually on***

***<u>November 15, his birth anniversary, celebrated as Janjatiya Gaurav Diwas. This day honors the service and sacrifice of tribal leaders and promotes the protection of tribal culture and rights in modern India. Aman Yadav, Akashvani News, Delhi</u>***

**CHHATTISGARH - IED BLAST**

In Chhattisgarh, Additional Superintendent of Police martyred in an IED blast triggered by Maoists. The incident took place in Sukma district this morning when a team of police personnel was on patrolling in view of a bandh called by Naxalites on June 10. A pressure Improvised Explosive Device- IED planted by naxalites exploded near Dondra village on Konta-Errabor road. In this incident, the ASP (Konta) Akash Rao Giripunje was killed and some other police personnel were injured.

**VIKALP SHUKLA/RAIPUR/MAIL/1057 HRS**

**GAURAV** **DP-I**
**09-06-2025**
**DELHI CM-EK PED MAA KE NAAM**

Delhi Chief Minister Rekha Gupta said that Delhi government has set a target of planting 70 lakh trees this season to improve the city's environment. Under the initiative of Ek Ped Maa Ke Naam, Delhi Chief Minister Rekha Gupta today planted a sindoor plant in memory of her mother at a government school in Shalimar Bagh, New Delhi. Ms. Gupta said that the Delhi education department and schools are participating in the second series of 'Ek Ped Maa Ke Naam'. She accused that the previous government never took this project forward through the Delhi Government’s platform.

**BYTE-REKHA GUPTA [IN GNR MAIL]**

**AKSHIT/1133 HRS**

**SHUKLA** **MP-II**
**09.06.2025**
**TRUMP-TRAVEL BAN**

US President Donald Trump's order banning citizens of 12 countries

from entering the United States will come into force today.  The countries affected by the latest travel ban are Afghanistan, Myanmar, Chad, Republic of the Congo, Equatorial Guinea, Eritrea, Haiti, Iran, Libya, Somalia, Sudan and Yemen. The entry of people from seven other countries including Burundi, Cuba, Laos, Sierra Leone, Togo, Turkmenistan and Venezuela will be partially restricted. The Trump administration cited concerns over terrorism, poor identity verification, visa overstays, and inadequate criminal record-keeping as reasons for the ban. The order was issued through a presidential proclamation, similar to an executive order.

CB/BAIG/REUTERS/BBC//0603